తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

బుధవారం
10 సెప్టెంబర్ 2025

పేజీలు : 10

Follow :






ప్రత్యేక అధికారుల పాలనలో...

# పడకేసిన పారిశుద్ధ్యం

**ఉర్కొండ సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**
మండలంలోని గ్రామాల్లో పంచాయతీ రాజ్ ద్వారా ఎంపికైన ప్రజాప్రతినిధుల కాలం 2024 ఫిబ్రవరితో ముగిసింది. వివిధ కార ణాలతో పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధం గ్రామాల్లో పడకేసింది. ఒక్కొక్క అధికారికి మూడు నాలుగు గ్రామాలు ఇవ్వడంతో వారానికి, లేదా 15 రోజులకు ఒకసారి పర్యటించాల్సిన అధికారులు పని ఒత్తిడి వల్ల గ్రామాల్లో పర్యటించలేకపోతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ పర్యవేక్షణ కరువడంతో గ్రామాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. కాలనీలలో ఇండ్ల మధ్యలో ఉన్న పాతబడిన బావులు, ఉపయోగంలో లేని ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు పేరుకుపోయి విష సర్పాలు వచ్చి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆర్థిక సంఘం నుండి నిధులు రాక



గ్రామాల్లో చెత్త తీసుకపోయే ట్రాక్టర్లు రెండు మూడు రోజులకు ఒకసారి పనిచేస్తున్నాయి. గ్రామాల్లో నిధులు రాకున్నా ప్రజాప్రతినిధులు ఉండటంతో అప్పులు చేసి మరి పనులు సరిగా జరిగేటట్లు చూసేవారు.

**నిధులకు కటకట**

గ్రామ పంచాయతీలు నిధుల కటకటను తీవ్రం గా ఎదుర్కొంటున్నాయి. ఖాతాల్లో డబ్బులు లేక, అత్యవసర పనులకు ఖర్చు చేయలేక సతమత మవుతున్నాయి.
పారిశుధ్య
కార్మికుల జీతాలు,
పైపుల లీకేజీ మరమ్మతు, బోర్ల మరమ్మతు పనులు, పంచాయతీ ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు వాయి దా, గ్రామా ల్లో విద్యుత్ దీపాలు, నెలనెలా విద్యుత్ బకాయిలు.. ఇవన్నీ కచ్చితంగా చెల్లించాల్సిందే. నిధుల లేకపో వడంతో ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేకాధికా రులు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గామ కార్యదర్శులే ఎలాగోలా కార్మికులకు జీతాలు సర్దుబా టు చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో గ్రామపంచాయతీ రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు అప్పు చేసి చెల్లి స్తున్నారు. పంచాయతీల ప్రత్యేకాధికారులు ఖర్చు విషయంలో లెత్తేస్తుండడంతో భారమంతా కార్యద ర్శులపైనే పడుతోంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్లమని ప్రత్యేకాధిరులు దాటవేత ధోరణిని అనుసరిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తొందరగా స్థానిక ఎన్నికలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా ప్రజాకవి
## కాళోజీ జయంతి వేడుకలు

**మహబూబ్ నగర్, బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**
ప్రజా కవి, పద్మవిభూషన్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలు కొనియాడారు.. కాళోజీ తెలుగు, ఉర్దూ హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో అనేక రచనలు చేసి ఖ్యాతి గడించారు. తన కవితల ద్వారా పేదలు, తెలంగాణ ప్రజల ఆవేదన, ఆగ్రహాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. కాళోజీ నారాయణ రావు రాసిన నా గొడవ సంకలనంలో సమకాలీన సామాజిక సమస్యలను ఏకరువు పెట్టారు. ఆంధ్ర సారస్వత పరిషత్ వ్యవస్థాపక సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి సభ్యుడిగా కూడా సేవలందించారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, గృహ నిర్మాణం శాఖ .పి.డి వైద్యం భాస్కర్, కలెక్టరేట్ ఏ వో సువర్ణరాజ్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. మిగతా 7లో..



# కుసునూరు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

**మంత్రి దామోదర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రెండు మండలాల ప్రజలు**

**రాయికోడు, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**
మండల పరిధిలోని కుసునూరు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రూ.5.5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్ లు తెలిపారు. ఇటీవల భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో రాయికోడ్ చౌరస్తా నుండి కుసునూరు రాగాపూర్ వెళ్లే బ్రిడ్జి పూర్తిగా దెబ్బతీయడంతో పలు సందర్భాల్లో రాకపోకలు అంతరాయం ఏర్పడి రోడ్డును ముగించారు. బ్రిడ్జి విషయమై మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ తక్షణమే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఐదున్నర కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఈ నిధుల మంజురుతో రాయికోడు న్యాల్కల్ మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు మంత్రి దామోదర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇష్టారాజ్యంగా వైన్ షాప్‌ల నిర్వహణ



- ఎమ్మార్పీ రేట్ కంటే అదనంగా సొంత స్టిక్కర్ మాల్‌తో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా
- బెల్టు షాపుల జోరు పట్టించుకోని ఎక్సైజ్,పోలీస్ శాఖ అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు

**నంగునూర్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) :** ఆదాయమే లక్ష్యంగా వైన్ షాపులకు టార్గెట్లు విధిస్తున్న ఎక్సైజ్ శాఖాధికారులు నిబంధనలను పాటిస్తున్నారా, లేదా అనే విషయమై తనిఖీలు చేయడం లేదు. వైన్ షాపుల యజమానులు నెల నెలా ఇచ్చే మామూళ్లు తీసుకుని అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. విచ్చల విడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసి బార్లను తలపించేలా పర్మిట్ రూములు నిర్వహిస్తున్నా సంభందిత ఎక్సైజ్ శాఖా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం గమ నార్హంగా మారింది. అధిక లాభాలే లక్ష్యంగా భావించి బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న వైన్స్ యాజమాన్యం. ఇంత జరుగుతున్నా తమకు ఏమి తెలియనట్టుగా విదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది. వివరాల్లోకి వెళితే నంగునూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న బెల్టు షాపులకు ఇష్టానుసారంగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. అట్టి బెల్టు షాపుల నిర్వహకులు మాత్రం యధేచ్ఛగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మండల కేంద్రంలోనీ వైన్స్ షాపు వద్ద నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములను పెద్ద పెద్ద రేకులతో షెడ్డు లను నిర్మించి అందులో బెంచీలను, బల్లలను వేసి యదేచ్ఛగా సిట్టింగులను నడిపిస్తున్నారు.వైన్ షాపుల నిర్ణీత కొలతల ప్రకారం ఒక చిన్న గదిలో మాత్రమే పర్మిట్ రూంలో నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి బెంచీలు గాని బల్లలు గాని వేయకుండా నిర్వహించాలి. గ్లాసులు మందు సీసాలు పెట్టుకునేందుకు మాత్రమే వాల్ చెక్కలను వేయాలి. కానీ వైన్స్ షాపు యజమానులు పెద్దపెద్ద షెడ్డులను ఏర్పాటు చేసి సిట్టింగ్ లను నిర్వహిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులకు నెలనెలా మామూలు ముట్టచేపుతూ మిగతా 2లో..



## బీటీ రోడ్డు మంజూరు చేయాలని వినతి

**మక్తల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)**

మక్తల్ మండలంలోని దాసర్ దొడ్డి గ్రామ ప్రజలు యువత ఆధ్వర్యంలో సోమవారం దాసర్ దొడ్డి నుండి మక్తల్ తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేస్తూ తాసిల్దార్‌కి, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి వేర్వేరుగా వినతి పత్రాలు పత్రాలు అందజేశారు. అనంతరం అఖిలపక్ష నాయకులు సిఆర్ గోవింద్ రాజ్, నాయకులు భగవంతు, కొల్లూరు లక్ష్మణ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న నేటికీ పాలకుల నిర్లక్ష్యం అధికారుల నిర్లక్ష్యం వల్ల బీటీ రోడ్డు ఇప్పటిదాకా మంజూరు కాలేదంటే ఎంత దౌర్భాగ్యస్థితితో తేటతెల్లమవుతుందని అన్నారు. వర్షం వస్తే గుంతలు బురదలో వాహనదారులు ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఇతర అవసరాల నిమిత్తం మక్తల్ కు రావాలంటేనే ప్రాణం గుండెల మీద చేయి పెట్టుకున్నంత పని అదే కాదు గర్భిణి స్త్రీలు డెలివరీ కోసం ప్రభుత్వ అంబులెన్స్ లో ఆసుపత్రికి వచ్చే సందర్భంలో ఆ గుంతలకే అంబులెన్స్‌లోనే డెలివరీ అయ్యే పరిస్థితి దాపు రించిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధి మంత్రి వెంటనే స్పందించి బీటీ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ అజయ్, హృదయ్, కే గోపి, ఏ లక్ష్మణ్, ఏ నవీన్, అరుణ్, ఉదయ్, రమేష్, ఆదిమూర్తి, జి పవన్, పి లక్ష్మణ్, ఏం లోకేష్, కంకిరి నాగమ్మ, వెంకటమ్మ, ఆశప్ప, మాజీ సర్పంచ్ వెంకటప్ప, గౌరప్ప తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :**

లయన్స్ క్లబ్ మఖ్తల్ బీమా ఆధ్వర్యంలో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాస్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. సుమారు 80 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా... 40 మందికి వెంటనే కంటి శస్త్ర చికిత్సలు అవసరమైనట్లు గుర్తించి, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కి ఉచిత ఆపరేషన్ కోసం తరలించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ మఖ్తల్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు వేల సంఖ్యలో ఉచిత కంటి ఆపరేషన్లు చేశామని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, కంటి వైద్య సిబ్బంది జ్యోతి, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా వైన్ షాప్‌ల నిర్వహణ




బార్లను తలపించేలా పర్మిట్ రూములను నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వైన్స్ షాపుల వద్ద ఏర్పాటు చేస్తున్న వసతులు బార్లలో కూడా ఉండడం లేదన్న చర్చ మండల వ్యాప్తంగా సాగుతోంది. బార్లను మైపరిపించేలా వైన్స్ షాపులు ఉండటం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్ వద్ద పర్మిట్ రూమ్ లో కాకుండా మరీ యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్నా పోలీసు, ఆబ్కారి శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదని పలువురు వాపోతున్నారు. వైన్స్ నిర్వాహకులు మాత్రం అంతా తామే చూసు కుంటామని సంబంధిత అధికారులకు తెలిపి విచ్చలవిడిగా వ్యవ హరిస్తున్నారు. వైన్స్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన పర్మిట్ రూములలో సకల వసతులు ఉండేలా వైన్స్ యజమానులు దృష్టి పెడుతున్నారు. ఇదిలా ఉండగా మద్యం షాపు గ్రామానికి దగ్గర్లో ఉండడం అదికూడా రోడ్డుకు పక్కనే ఉండటంవలన మహిళా పాదచారులకు అటు వైపు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్తితి నెలకొంటుంది. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోనీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### నాగర్ కర్నూల్ జిల్లా ఉన్న సైబర్ వారియర్స్‌కి
# టీ షర్టులను అందజేసిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 9(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలో 22 పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్స్ కానిస్టేబుల్స్‌కి తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆఫీస్ నుండి వచ్చిన సైబర్ వారియర్స్ టీ షట్‌లను అందజేసి ఇప్పటినుండి సైబర్ వారియర్స్ అవేర్నెస్ ప్రోగ్రాంని కండక్ట్ చేసినప్పుడు సైబర్ వారియర్స్ టీ షర్టులను వేసుకొని మాత్రమే అవేర్నెస్ ప్రోగ్రాం చేయాలని మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ కేసెస్ ఎక్కువగా అవుతున్నాయి. వాటి మీద అవ గాహన కల్పించి ప్రజలకు న్యాయం చేకూరే విధంగా చేయాలని జిల్లాలో ఉన్న 22 మంది సైబర్ వారియర్స్‌కి దిశా నిర్దేశాలు చేశారు. ఈ కార్యక్ర మంలో డిసిఆర్బి సీఐ ఉపేందర్ రావు, ఎస్బిసిఐ కనకయ్య ఎస్సై ఉమాదేవి తో పాటు జిల్లా సైబర్ వారియర్ రవి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## బి గోపాలంను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

**మాగనూరు (జనం సాక్షి) :**

నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలంను పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఆగస్టు 29 జాతీయ క్రీడల దినోత్సవం రోజున నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో, మక్తల్ మినీ స్టేడియం నుండి కొత్త గార్లపల్లి రోడ్డు వరకు నిర్వహించిన 5 కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలలో మాగనూరు మండలం, వడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 9 మంది విద్యార్థులు పాల్గొని, క్రీడా ప్రతిభను చాటారు, వారిలో ఇద్దరు విద్యార్థులు శ్రీహరి, సాయికుమార్ లు రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాటు, పోటీల లో పాల్గొన్న తొమ్మిది మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, పార్టి సిపేషన్ సర్టిఫికెట్స్, మెడల్స్‌ను అందజేసి అభినం దించారు. బి. గోపాలం మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సైకిలి ంగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల చివరి వారం లో హైదరాబాదులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల వైపు మళ్ళించాలని కోరారు. జిహెచ్ఎం గురు రాజారావు, పిడి రేణుక, ఉపా ధ్యాయులు పురుషోత్తం ,అమ్మన్న , బీమ్ రెడ్డి,బాలప్ప, రామ్ గోపాల్, శ్రీనివాసరావు ,గోపాల్, కే. శ్రీనివాస్, రవీందర్ ,జే .శ్రీనివాస్, నరేందర్ పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై శిక్షణ






**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మంగళవారం నాడు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా మహిళా సాధికారత లో భాగంగా ఏ ఎన్ ఎం లకు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడి టీచర్లకు లింగ వివక్ష, లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం, హెచ్ఐవి/ఎయిడ్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ మాట్లాడుతూ పిపిటి ద్వారా మండలాలు వారిగా ఆడ, మగ శిశు జననాలను తెలియ జేశారు. కొన్ని మండలాల్లో ఆడ శిశువుల నిష్పత్తి తగ్గిందని, ప్రస్తుతం 1000 మగ పిల్లలకు 892 ఆడ శిశువులు జన్మిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర సరాసరి 939 గా ఉందని తెలియజేశారు. కావున క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆడ శిశు భ్రూణ హత్యలను నివారించి, లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం అమలుకు సహకరించాలని తెలియజేశారు. ఎవరైనా గర్భవతులకు స్కానింగ్ చేసి లింగ నిర్ధారణ చేసినచో 8500879884 నెంబర్ కు ఫోన్ ద్వారా కానీ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివకుమార్ హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆరోగ్య ఉపకేంద్రం)లో హెచ్ఐవి పరీక్ష కిట్లు అందుబాటులో ఉన్నాయి, కావున అవసరమైన వారికి హెచ్ఐవి పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ అయినవారికి ఆంటీ రిట్రో వైరల్ చికిత్స ఇప్పించడం వలన హెచ్ఐవి వ్యాధిని అరికట్టవచ్చు అన్నారు. కార్యక్రమం చివరిలో అందరికీ ఆడపిల్ల సంరక్షణలో తమ వంతు బాధ్యత వహిస్తామని, ఆడ శిశువుల నిష్పత్తి పెరగడంలో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజేశ్వరి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, సోషల్ ఆక్టివిస్ట్ హైందవ రెడ్డి, సి డి పి ఓ లు, అంగన్వాడి సూపర్వైజర్లు, దిశా ప్రోగ్రాం మేనేజర్ రమేష్, రవీందర్ రెడ్డి, వివిధ ప్రాంతాల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఖిల్లాలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి
### బిజెపి నాయకులు సిరిసాల సాయి నాథ్

**ఖిల్లా ఘనపురం సెప్టంబర్ 9 (జనం సాక్షి)**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ప్రభుత్వం డిగ్రీ కాలేజ్‌ను ఏర్పాటు చేయాలని బిజేపి పార్టీ మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సిరిసాల సాయినాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పత్రికేయుల భవనంలో బిజేపి పార్టీ యువనాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం ముఖ్య అతిథుగా పాల్గొని తెలిపారు. అనంతరం సాయినాథ్ మాట్లా డుతూ డిగ్రీ కాలేజ్ కావాలని ఎన్నో ఏళ్ల నుండి ప్రభు త్వాలని అడుగుతున్న నిమ్మకునిరువచ్చున్నట్లు వ్యవహరిస్తున్నారని గత ఎన్నికల సమయం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో భాగంగా అధికారం లో రాగానే మండల కేంద్రంలో డిగ్రీ కాలేజ్‌ను ఏర్పాటు చేస్తామని ప్రలోబాలు పలికి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ తో పాటు బిజెపి పార్టీ దళిత యువ మిర్చ ప్రధాన కార్యదర్శి శివ శంకర్,యువ మోర్చా అధ్యక్షులు కొరిగేలా గోపాల్, భూత్ అధ్యక్షులు రాజు,, చక్రవర్తి గౌడ్, గొనెలా రాము ,శ్రీనివాసులు , గొనెలా శివకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గం

కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు




కల్వకుర్తి సెప్టెంబర్ 09( జనం సాక్షి న్యూస్)

మేడ్చల్ జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది సురేష్ బాబు పై రౌడీమూకలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం దుర్మార్గపు చర్య అని కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. న్యాయవాదిపై దాడి చేయడం నిరసిస్తూ కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించారు. దాడి నిరసిస్తూ న్యాయవాదులు స్థానిక ఆర్డీఓ కార్యాలయం చేరుకుని ఆర్డీవో ఎంపీ జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో దేశంలో న్యాయవాదులపై తరచుగా దాడి జరుగుతుండడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కి న్యాయవాదుల ఆందోళన తెలియజేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఏజీపీ లు వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ రాజ్ న్యాయవాదులు చిందం కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి అమరేందర్ ,జమీల్ అహ్మద్ రాంగోపాలు,సుధాకర్ రెడ్డి, నాగరాజు, జంగయ్య, మల్లేష్, ప్రశాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు డిజిటల్ అక్షరాస్యత అమలు చేయాలి

- స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నరేష్



మల్దకల్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి)

ఈ విద్యా సంవత్సరంనుండిఅమలు చేయ బోతున్న కృత్రిమ మేధస్సు,డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని సంపూర్ణ అవగాహన చేసుకుని విజయవంతంగా పాఠశాలల్లో అమలు చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. మంగళవారం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సముదాయ సమావేశంలో విద్యా శాఖ నిర్వహించినఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాన్ని నూరు శాతం చేరుకోవడానికి ప్రభుత్వం కృత్రిమ మేధస్సు డిజిటల్ అక్షరాస్యత కరికులంను రూపొందించి 1 నుండి 5 తరగతులవరకు కూడా కంప్యూటర్ కోడింగ్ లాపై రిసోర్స్ పర్సన్లు భీముడు, నాగరాజులు అవగాహన కల్పించారు.ఎఫ్ ఎల్ ఎన్ సంబంధిత పరీక్షలు, మధ్యాహ్న భోజన అమలు, విద్యార్థుల హాజరు పై సమీక్ష చేశారు.అందరూ సమయ పాలన పాటించి, గుణాత్మక బోధన జరపాలని అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వెంకట్రాములు, నాగరాజులను సన్మానించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, విజయ భాస్కర్, నల్లన్న, భీముడు,నాగరాజు,సీతం నాయుడు, రజిత,నాగరాణి, రాధాలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



చిన్నశంకరంపేట సెప్టెంబర్ 09 (జనం సాక్షి)

మెదక్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా మనీష్ రెడ్డి ఎంపిక కావడం గర్వనీయమని గ్రామపంచాయతీ సెక్రటరీ నాంపల్లి, సూరారం తాజా మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూరారం ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనిష్ రెడ్డి,నీ తాజా మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్, మంగళ వారం ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమ ంలో తాజా మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్ మాజీ ఎంపిటిసి చిలుక నాగరాజు పి ఏ సి స్ చైర్మెన్ జనగామ మల్లారెడ్డి డీలర్ నాగరాజు, ఉపాధ్యాయులు రవి, జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ వెంకటేశం, మాధవాచారి బాలరాజు, స్వప్న,విద్యార్థులు,తోపాటు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పిఎసిఎస్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



రేవల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)

గోపాల్ పేట మండల కేంద్రంలోని శ్రీ సాయి ఫెర్టిలైజర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను తీసుకొని వెళ్ళాలి అని అన్నారు. రైతులు విడతల వారిగా యూరియా ను ఎకరాకి 25-30 కిలోలు మాత్రమే వరిలో వాడుకోవాలని సూచించారు. ధరల పట్టిక, అందుబాటులో ఉన్న యూరియా నిల్వను ప్రదర్శించాలి. మండలం లో రైతులకు సరిపడా యూరియా అందుబాటు లో ఉంది. రైతులకు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఈ పాస్ మెషిన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని సూచించడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర కి మాత్రమే ఎరువులు అమ్మాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, వ్యవసాయ అధికారి కరుణశ్రీ, గోపాల్ పేట తహసిల్దార్ పాండు, ఎంపి డిఓ భవాని, గోపాల్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సిఈఓ రాంమోహన్, ఏఈఓలు పాల్గొన్నారు.



# గణపతికి లడ్డు ప్రసాదం సమర్పించిన బి వెంకటేష్‌కు సన్మానం

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :

మండల పరిధిలోని గాధిర్యాల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి సొంత గ్రామానికి చెందిన,బదుల వెంకటేష్ కుటుంబం సుమారు 3,000 రూపాయల 11కేజీల విలువైన లడ్డు ప్రసాదాలను బహుమతిగా సమర్పించింది.ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బత్తుల వెంకటేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ బి.రామకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి.చంద్రయ్య, సభ్యులు జి.పాండు,టి. లక్ష్మీనారాయణ,టి.అంజలయ్య తో,పాటు ఇతర సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈసన్మాన కార్యక్రమం గ్రామంలో గణపతి ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితం చేసింది. బదుల వెంకటేష్ కుటుంబం యొక్కఈఔదార్యాన్ని సంఘం సభ్యులు ప్రశంసించారు.గణపతి పూజలో భాగంగా ఈ ప్రసాద బహుమతి గ్రామ ప్రజల మధ్య సామరస్యాన్ని,భక్తిని మరింత పెంపొందించిందని వారు తెలిపారు.

# నేడు జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం

కల్వకుర్తి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)

జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం టి యు డబ్ల్యూ జె ఐజేయు సంఘం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల కు జిల్లా పరిధిలోని అన్ని తాలూకా మండలాలకు చెందిన జర్నలిస్టు కుటుంబాల సభ్యుల ఆరోగ్య రక్షణ కోసం జర్నలిస్టు సంఘం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరు కృష్ణయ్య కోరారు. ఈ శిబిరంలో బిపి, సుగర్, గుండె తదితర ఆరోగ్య పరీక్షలు ఉచితంగా కేవలం జర్నలిస్టు కుటుంబాల సభ్యుల కు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నియోజకవర్గం లోని కల్వకుర్తి, వెల్దండ,చారకొండ, వురుకొండ,వంగూరు మండలాలకు చెందిన జర్నలిస్టు సోదరులు మీ తోపాటు మీ కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.ఉదయం 9 గంటల నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుంది త్వరగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, జర్నలిస్టు సోదరులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

చిలప్ చేడ్,09సెప్టెంబర్ జనంసాక్షి :

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చిట్కుల్ గ్రామంలో చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిట్కుల్ గ్రామానికి చెందిన బ్రాహ్మణపల్లి శివకుమార్ వయసు 27సం. లు గల వ్యక్తి మంగళవారం నాడు వ్యవసాయ పొలంలో గడ్డి మిషన్ తో గడ్డి కోస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఈ ఘటన స్థలంలో కుటుంబ సభ్యులు గ్రామ స్తులు తెలియజేశారు సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని స్వాధీనం చేసుకొని మృతుడి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.






# యువజన కాంగ్రెస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీహరి

కృష్ణ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)

కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ జన్మదినం సందర్భంగా మంగళవారం మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మత్స్య,పాడి పరిశ్రమ,క్రీడలు యువజన శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి కేక్ కట్ చేసి షేక్ సర్ఫరాజ్‌కు శాలువతో సత్కరించి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే... రాజ మార్గం

**లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి : ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**
రాజీ మార్గమే రాజ మార్గం అని ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిధారులు సద్వినియోగం చేసుకోవాలనీ నారాయణపేట ఎస్పి యోగేష్ గౌతం సూచించారు. వివాదాలు అనేవి పెంచుకో వాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని అన్నారు.జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞ ప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 13న నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరు గుతుందని అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దినినీ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేటట్లు చూడాలి



**మల్దకల్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మాసపు ఆశా దినం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య పర్యవేక్షకులు ఆశా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో డాక్టర్ స్వరూప రాణి మాట్లాడుతూ తల్లి గర్భవతులను పిహెచ్సి డిహెచ్ లలో చెకప్స్ అయ్యే విధంగా చూడాలనిఆమె అన్నారు. సమావేశంలో సిహెచ్ఓ గంగ స్వామి వెంకట స్వామి సూపర్వైజర్ శ్రీధర్,హెల్త్ అసిస్టెంట్లు జయరాం, నాగేంద్రం,దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు ఆరోగ్యంపై అవగాహన

**మక్తల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)**
పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు ఆరోగ్యం పై ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీ చందన, డాక్టర్ సమీరా బేగం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థినిలు రుతుస్రావం సమయంలో కలిగే సమస్యలు, చదువుపై దృష్టి సారించకపోవడం వంటి వాటిపై తగిన సూచనలు వివరించారు. ఇబ్బందులను అధిగమించి, విద్యపై దృష్టి సారించేలా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ప్రతి ఒక్కరూ మెరుగైన ఆరోగ్యం కోసం తగిన వ్యాయామం చేయాలని, ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బాలల రక్షణ చట్టాలపై అవగాహన

న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సౌజన్య




**సంగారెడ్డి ప్రతినిధి,సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**
జువెనైల్ జస్టిస్ యాక్ట్, పోక్సో యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగినదని న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ (డి ఎల్ ఎస్ ఏ) సౌజన్య తెలి పారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఇష్ట జూనియర్ కళాశాల, సంగారెడ్డి లో నిర్వహిం చబడింది. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ( డి ఎల్ ఎస్ఏ) సెక్రటరీ సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్, పోక్సో యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను వివరిం చారు. సైబర్ క్రైమ్స్, ఆన్ లైన్ మోసాలు, సోషల్ మీడియా ప్రభావాలు గురించి అవగాహన పెంచి, బాధ్యతాయుతంగా టెక్నాలజీ వినియోగిం చుకో వాలని సూచించారు. మాదకద్రవ్యాల వ్యస నం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించి, అలాంటి అలవాట్లను దూరం పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇష్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్, ఎస్సై నర్సింలు, ఎక్సిబిషన్ ఎస్సై దిలీప్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు.

## 14 డీజేలు సీజ్, కేసు నమోదు : ఎస్సై

**మక్తల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** 14 డీజేలు సీజ్, కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డీజేలను నిషేధించడం జరిగిందని పలుమార్లు మంటపాల ఆర్గనైజర్స్ తో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తెలిపిన, ఆర్డీవో జారీ చేసిన ఆర్డర్ కాపీని అందరికీ ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా మక్తల్ గణేష్ నిమజ్జనంలో వినియోగించిన డిజె సౌండ్ సిస్టం 14 డీజేలను సీజ్ చేసి డీజే డ్రైవర్స్, ఓనర్స్, మండపాల ఆర్గనైజర్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## పిఎసిఎస్‌లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**రేవల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండల కేంద్రంలోని శ్రీ సాయి ఫెర్టిలైజర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను తీసుకొని వెళ్ళాలి అని అన్నారు. రైతులు విడతల వారిగా యూరియా ను ఎకరా కి 25- 30 కిలోలు మాత్రమే వరిలో వాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకి మాత్రమే ఎరువులను అమ్మాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, మండల వ్యవసాయ అధికారి కరుణశ్రీ, గోపాల్ పేట తహసిల్దార్ పాండు, ఎంపిడిఓ భవాని, గోపాల్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సిఈఓ రాంమోహన్, ఏఈఓలు పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజి : ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** తెలంగాణ భాష, యాసలో ని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజి చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల నివాళులు నివాళులర్పించారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**సంగారెడ్డి, సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా రాయకోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంగళవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భ ంగా ఆందోల్ నియోజకవర్గం లోని రైతులకు సంబంధించిన యూరియా తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**రేవల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)**
గోపాలపేట్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థులు తమ అసాధారణ మెమరీ ప్రతిభను ప్రదర్శించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గౌరవ స్థానం సంపాదించారు. తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి చెన్న పద్మ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థినులు సామెతలు, సుభాషి తాలు, ప్రముఖుల జయంతులు, పదహారణలు, జతీయాలు వంటి అంశాలలో ఒక్కొక్కరు 100 అంశాలను అతి తక్కువ సమయంలో గుర్తించి ప్రదర్శించారు.

శ్రీవల్లి 100 తెలుగు సామెతలు, శివాని 100 సుభాషితాలు, అనిత 100 ప్రముఖుల జయంతులు, శారద 100 పదహారణలు, మేఘమాల 100 జతీయాలను అద్భుతంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ విజయం చిన్నారుల సృజనాత్మకత, కృషి, తెలుగు భాషపై ఉన్న మమకారాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.

# మెరుగైన విద్య నాణ్యమైన భోజనము అందించాలి

### జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**మల్దకల్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**
విద్యార్థులకు మెరుగైన విద్య,నాణ్యమైన భోజనం,అన్ని సౌకర్యాలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మల్దకల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి 100 శాతం హాజరు ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. వంటశాల ప్రదేశం,వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకో వాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ ప్రతి 15 రోజులకు పాఠశాల నిర్వహణ తనిఖీ చేసి రిమార్కులు అందిస్తున్నారని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. 10వ తరగతి చదువుతున్న అనాథ విద్యార్థినితో ప్రత్యేకంగా మాట్లాడి, హాస్టల్ లో అన్ని వసతులు,సౌకర్యాలు అందిస్తున్నట్లు పేర్కొని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ విజయలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రమశిక్షణ ముఖ్యం

### ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు

### పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

### అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):**
విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణను, మంచి నడవడికను కూడా అలవర్చుకోవాలని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు విద్యార్థులకు సూచించారు. మంగళ వారం బిసినపల్లి మండలం పాలెం డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ, సమాజంలో తెలివైన వారు అన్ని అవకాశాలను వినియోగించు కుంటారని తెలిపారు. అలాగే మన కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కళాశాలలో ఉన్న వసతులను అన్నింటిని ఉపయోగించుకుంటూ మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమ విద్యార్థుల దశలో తమ శక్తి నైపుణ్యాలను ప్రదర్శించాలని అన్నారు. చనిపోయినా కూడా గుర్తుండేలా జీవించాలి ప్రభుత్వ సైన్స్ డిగ్రీ ఐడి కళాశాల ప్రిన్సిపాల్ మదనమోహన్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ ఐడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధన్ మోహన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవించినంత కాలం చనిపోయిన కూడా గుర్తుండేలా జీవించాలని సూచించారు. మంచి వ్యక్తిత్వం అలవర్చుకుని, మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని తెలిపారు. వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఈ సందర్భంగా సూచించారు. రోజు పాఠాలు బోధించే ఉండడం అరుదని కానీ క్రమం తప్పకుండా పాఠాలు బోధించే ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు మీ కళాశాల ప్రిన్సిపల్‌గా ఉండడం మీ అందరి అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో హోరెత్తించారు. అనంతరం ముఖ్య అతిథితులకు, అధ్యాపకులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుష్మ,డాక్టర్ నాగరాజు, శివ, డాక్టర్ నాగలింగం, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, కవిత, వెంకటేష్, ప్రవళిత, రమేష్, ప్రకాష్, మనోజ్, యాదగిరి, రాములు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





**భూత్పూర్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :**
పేదల కోసం పని చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తాటిపర్తి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఒక కోటి ఐదులక్షల రూపాయల వ్యయంతో పెద్ద తండా నుండి లోక్యతాండ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం వెల్కిచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, నలభై లక్షల నిధులతో అంగన్వాడీ, హెల్త్ సెంటర్ భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. నాగర్ కర్నూల్ మెయిన్ రోడ్డు నుండి కరివేన వరకు,లంబడి కుంట తండా నుండి వయా చౌల తండా కరివేన రోడ్ వరకు, పెద్ద తాండ నుండి లోక్యతాండ వరకు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది 20 నెలల కాంగ్రెస్ పాలనలో చేసి చూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీదేవి,డీఈ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్,పర్వతాలు,పల్లె రాం రెడ్డి, శేఖర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పీజీ సెంటర్‌కు సైన్స్ కోర్సులను మంజూరు చేయాలి

- పాలమూరు యూనివర్సిటీ వీసీ శ్రీనివాస్‌కి వినతి
- బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**
పాలమూరు యూనివర్సిటీలో యూనివర్సిటీ వీసీని కలిసి పీజీ సెంటర్‌కు సైన్స్ కోర్సులను మంజూరు చేయాలని బిఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య పాలమూరు యూనివర్సిటీ వీసీ శ్రీనివాస్‌కి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ నడిగడ్డలో ఉన్న ఒకే ఒక్క పీజీ సెంటర్ అందులో ఇంతవరకు ఒక సైన్సు కోర్స్ కూడా లేకపోవడం వలన విద్యార్థులకు సైన్స్ కోర్సులు చదవాలని ఆశయం ఉన్న దూర ప్రాంతాలకు వెళ్లలేక చదవలేక పోతున్నారనీ, తక్షణమే సైన్స్ కోర్సులను అయినటువంటి ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఎన్విరాన్మెంటల్ సైన్సు, బాటని, జువాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, మ్యాథమెటిక్స్ దాంతోపాటు పొలిటికల్ సైన్స్, ఎమ్మెస్డబ్ల్యూ కోర్సులు కూడా మంజూరు చేయాలని తెలిపారు. అదే విధంగా నిర్మాణం పూర్తయినటువంటి అకాడమిక్ బిల్డింగ్ తక్షణమే ప్రారంభించి క్లాస్లను స్టార్ట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో గణేష్ లడ్డు రికార్డు స్థాయిలో వేలం

**చేర్యాల సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :**
చేర్యాల పట్టణంలో సచిన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా వినాయక నవరాత్రి పూజల్లో భాగంగా, లడ్డు రికార్డు ధర పలికింది. చేర్యాల పట్టణానికి చెందిన కాటం వెంకటేష్ అనే వ్యక్తి రికార్డు స్థాయిలో రూ.85 వేలకు లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సచిన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల నరేష్ గౌడ్ లడ్డూను కాటం వెంకటేష్ కు అందించారు. అనంతరం కళాకారుల ఆటపాటలు, డప్పు చప్పుల్ల నడుమ గణనాథుని శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు ఉత్సవ ఊరేగింపులో పాల్గొన్నారు.



# డిజిటల్ యాప్ ద్వారా పంటకోత ప్రయోగాలపై శిక్షణ

- ముఖ్య ప్రణాళికాధికారి రవీందర్

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 09(జనం సాక్షి) :** పంటకోత ప్రయోగాల డిజిటల్ యాప్‌పై శిక్షణా తరగతులను మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్.ఐ.సి సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ ఎస్.ఓ, ఏ.ఈ.ఓలు వారికి కేటాయించిన గ్రామాలలో పొరపాటు లేకుండా పంటకోత ప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సేకరించిన వివరాలను సమయానికి డీజీసీఈఎస్ యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. డిప్యూటీ గణాంక అధికారులు నర్సింహులు,రాజేష్, ఎం.పి.ఎస్.ఓ లు, ఏ.ఈ.ఓ.లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ద్వార సత్వర న్యాయం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**
వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్-13వ తేది వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "జాతీయ మెగా లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో , ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు.

## శానిటేషన్ విభాగంలో వేధింపులను అరికట్టాలి

**- మున్సిపల్ వర్కర్స్ పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ**



**జడ్చర్ల, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**
మున్సిపాలిటీ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులపై వేధింపులను అరికట్టాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం బాదేపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ మాట్లాడుతూ శానిటేషన్ కార్మికు తెల్లవారుజామున 5 గంటలకు హాజరు పేరుతో జవాన్లు వేధిస్తున్నారని, కొత్తగా వచ్చిన శానిటరీ ఇన్స్ పెక్టర్ లేనిపోని నిబంధనల పేరుతో పది నిమిషాలు లేట్ అయినా డ్యూటీ కి తీసుకో వడం లేదని, రకరకాల రూల్స్ తో వేధిస్తున్నారని, పార్కులలో పనిచేస్తున్న మహిళలను దూర ప్రాంతాల పార్కులకు వెళ్లాలని జారీ చేస్తున్నారని, పెద్ద ఫోన్లు లేకుంటే తీసుకొని మీ ఫోన్లో ఫోటోలు దింపి ఇన్చార్జిలకు పెట్టాలని తెలుపుతున్నారని, ఇలాంటి లేనిపోని రూల్స్ పెట్టి శానిటేషన్ కార్మి కులను వేధిస్తున్నారని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి వేధింపులను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షురాలు అంజమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కృష్ణ, మహేష్, అనూష, స్వరూప, అలివేలు, చంద్రకళ, శ్యామల, యాదయ్య, దేపల్లి రాజు, వినోద్, గిద్ద శంకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహాయం

**చారకొండ, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)**
మండల పరిధిలోని జేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ అండగా నిలిచారు. మేరకు ఆలయ కమిటీ సభ్యులు, యువత ఇటీవల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిట బుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి దే వాలయ నిర్మాణం కోసం మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. వెంటనే స్పందించిన ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా దేవాలయ నిర్మాణానికి 50 బస్తాల సిమెంట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా యొక్క దేవాలయ నిర్మాణానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో దేవాలయ నిర్మాణ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీనివాసులు, వెంకటయ్య, శేఖర్, రమేష్, పరుశురాం, నరేందర్ తదితరు లు పాల్గొన్నారు.



## మాల పున్నమని విద్యార్థులను ఇంటికి పంపిన ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్

**- జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలలో బయటపడ్డ వైనం - జడ్.పి.హెచ్.ఎస్ ఐజ ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్ చేసిన కలెక్టర్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**
పాఠశాల సమయం ముగియకముందే విద్యార్థులను ఇంటికి పంపిన కారణంగా ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. మంగళవారం అయిజ కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బాలుర పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా పాఠశాల సమయంలో విద్యార్థులందరూ గైర్హాజరుగా ఉన్నారు.దీనిపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఇది ప్రభుత్వ సెలవు కాదు. అధికారికంగా కూడా ఎటువంటి సెలవు లేదు.అయితే విద్యార్థులను అనుమతి లేకుండా విద్యార్థులను ఇంటికి ఎందుకు పంపించారు?" అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. దీనికి ఉపాధ్యాయులు, "ఈ రోజు మాల పున్నమి కావడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లారు" అని సమాధానం ఇచ్చారు. అయితే దీనిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "ప్రభుత్వం ప్రకటించని సెలవును మీరు ఎలా ఇస్తారు? పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి బోధన పొందాలి. మీరు ప్రోత్సహించకపోతే విద్యార్థులు చదువు ఎక్కడ నేర్చుకుం టారు?" అని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషపాణి శర్మను సస్పెండ్ చేయాలని జిల్లా విద్యా ధికారికి కలెక్టర్ ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను స్వయంగా పరిశీలించారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ 100 శాతం హాజరుగా ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉత్తమ విద్య అందిం చడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని, ఆ దిశగా కృషి చేసి వంద శాతం ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాములు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన అధికారులు అభివృద్ధికి కృషి చేయాలి




**- జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**
గ్రామ పరిపాలన అధికారులు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి నిర్వహించి నియామక పత్రాలను అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పాలన అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థి సొంత నియోజకవర్గం కాకుండా వేరే నియోజకవర్గంలో మెరిట్ ప్రకారం ఎంచుకున్న గ్రామాలకు నియమించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గద్వాల నియోజకవర్గానికి 22 మంది,ఆలంపూర్ నియోజకవర్గానికి 57 మంది గ్రామపాలన అధికారులను మొత్తం 79 మందిని నియమించినట్లు తెలిపారు. నియామక పత్రాలు తీసుకున్న గ్రామ పాలన అధికారులు వెంటనే తమకు కేటాయించిన స్థలం లో జాయిన్ కావాలని ఆదేశించారు. గ్రామ పాలన అధికారి విధులతో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ విధులను కూడా నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. భూపాల్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కళలకు జీవం పోస్తున్నది కళా ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
విద్యార్థుల్లో దాగిఉన్నా సృజనాత్మక శక్తిని వెలిక్కి తీసేందుకు ప్రభుత్వం కళా ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రోత్స హిస్తు కనుమరుగవుతున్న కళాలకు జీవం పోస్తుందని చదువు తోపాటు సంస్కృతి సాంప్రదాయ కళలు నేర్చుకోని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పేటజిల్లా కు పేరు తేవాలని ఎయంవో విద్యాసాగర్ అన్నారు. మంగళవారం పాఠశాలవిద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బాల కేంద్రంలో విద్యార్థులకు జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కార్యమాన్ని నిర్వహిం చారు. అంతకుముందు సరస్వతి మాత చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా స్థాయి కళ ఉత్సవ్ వివిధ కళాంశాలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యాక్రమంలో బాలకేంద్ర సుపారింటెండెంట్ మహిపాల్ రెడ్డి సంగ నర్సింహులు జ్ఞానామృత వసంత్ కుమార్ పర్వీన్ బేగ్ శ్రీకాంత్ ఏడికే అపర్ణ శ్రీనివాస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దోషులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 9 జనం సాక్షి**
కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీసుశాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పి రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం రోజు జిల్లాపోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు,కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, డిసిఆర్బి ఎస్సై,తిరుపతిరెడ్డి,వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ పెద్దమందడి ఎస్సై, శివకుమార్, జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



**మక్తల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)**
కాలాన్ని ఆయుధంగా మార్చుకొని, తన కవిత్వం రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మంత్రి కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారిని, ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకార్ణమని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజా కవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని మంత్రి గుర్తుచేశారు. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా, వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని ప్రజలకు సేవ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.

**కాళోజీ జీవితం సాహిత్యా సేవకే అంకితం**
**- తెలుగు ఉపాధ్యాయురాలు ఎస్వి విజయలక్ష్మి**



**మాగనూరు (జనం సాక్షి)** "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవకు అంకితం అని తెలుగు ఉపాధ్యాయురాలు ఎస్ వి విజయలక్ష్మి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజీ నారాయణ రావు 111వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మురళీధర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడారు. తెలుగు ఉపాధ్యాయురాలైన విజయలక్ష్మి 100 మంది తెలుగు కవుల చిత్రపటాలు పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజన, కళావతి, వెంకటస్వామి, పుంజనూర్ సంధ్య, అనిత, రామక్రిష్ణ, రాకేష్ శర్మ, ఇందురాని,శ్రీనివాస్, నాగసుధ, తదితరులు పాల్గొన్నారు.

**కాళోజీకి ఘన నివాళి**

**కృష్ణ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :** కృష్ణ మండల కేంద్రంలో మంగళవారం కాళోజీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. మండల ఉపాధ్యాయుల సమావేశం లో మండల విద్యాధికారి నిజాముద్దీన్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్ , కిశోర్ కుమార్,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా నివాళి అర్పించి వారి సేవలను కొనియాడారు. దండు శేఖర్,వి రామకృష్ణ, యన్ శివరాజ్,సూర్యకాంత్, ఈరన్న,శ్రీనివాస్,రవి కుమార్, ఖాసీంఅలీ,గంగాధర్, హన్మదాస్, మోహన్, వినోద్, కల్యాణి,అనిత,అమృత, స్వాతి, పద్మావతమ్మ, జ్యోతి,శోభారాణి, అమీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**చైతన్య స్కూల్‌లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు**

**మహబూబ్ నగర్, బ్యూరో సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**



ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటారు. ఈ తేదీని ప్రసిద్ధ రచయిత, కవి, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా భాషా దినోత్సవంగా నిర్ణయించారు. కాలోజి తన కవిత్వం, రచనల ద్వారా ప్రజల సమస్యలను ప్రతిబింబించి, తెలంగాణ సాంస్కృతిక విలువలకు గొప్ప ప్రాధాన్యత ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్‌లో భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎజిఎం భాస్కర్ రెడ్డికోఆర్డినేటర్ రఘు బాబు ప్రిన్సిపాల్ శ్రీధర్ డీను మహేష్ సి బాచ్, ఇంచార్జీ తాభసుం నౌషిన్ ప్రైమరీ ఇంచార్జీ ప్రియా మేడమ్ పి పి టి ఇంచార్జీ సునీత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో**



**మహబూబ్ నగర్, బ్యూరో సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**
స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం నాడు తెలుగు విభాగం ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమీనా ముంతాజ్, డాక్టర్ శ్రీదేవి తెలుగు విభాగం తరపున ఘన సత్కారం చేశారు. తెలుగు విభాగం అధ్యాపకులు, సునీత, హేమలత, ప్రభాకర్, కృష్ణుడు, మల్లికార్జున్, మధుసూధన్ శర్మ,మద్దిలేటి,కేశవర్దన్ గౌడ్ మరియు ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొనారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**
చౌటకూర్ మండలంలోని కోర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. అలాగే తెలంగాణ తెలుగు భాష దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటకూర్ ఎంపీడీవో కే.శంకర్ హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన వారిలో ప్రధానో పాధ్యాయులు ఏ. అడివప్ప ,మొగులయ్య, మానేయ, బి. శ్రీనివాస్ ,నాగరాజు ,యాదగిరి , తిరుపతి రెడ్డి ,ఓం ప్రకాష్ ఉన్నారు. తాజా మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ముకుందం, సంజయ్ కుమార్ , మల్లేశం పంచాయతీ కార్యదర్శి, మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రాజకుమార్, మోహన్ పాల్గొన్నారు.

**ప్రజాకవి కాళోజీకి ఘన నివాళి**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బీ. సంక్షేమ శాఖ అధికారి, కలెక్టరేట్ స్టాఫ్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.





**కాళోజి తెలంగాణ భాషకు చేసిన సేవలు మరువరానివి**
**- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**

**తూప్రాన్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** కాళోజి సేవలు మరువరానివని తూప్రాన్ ఆర్టీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. ఆర్డిఓ కార్యాలయంలో కాలేజీ జన్మదిన వేడుకలు జరిపిన సందర్భంగా మాట్లాడారు. ఆర్‌డిఓ జయ చంద్రారెడ్డి కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



**మున్సిపల్ కార్యాలయంలో** కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాళోజి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**వైభవంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు**



**ఉర్కొండ సెప్టెంబరు 9, (జనం సాక్షి) :** మండల కేంద్రములోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో తెలంగాణ కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాకారుల వేషధారణలో పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. తెలంగాణ భాషా ఔన్నత్యాన్ని తెలిపాయని పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు ,పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ ,వైస్ ప్రిన్సిపాల్ కవి ,రచయిత రామ్ పెరుమాండ్ల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**మక్తల్ మండలంలో ఘనంగా తెలంగాణా భాషా దినోత్సవం**

**మక్తల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** మక్తల్ మండలంలోని మంతన్ గోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజిటెడ్ హెడ్మాస్టర్ అమీరుద్దీన్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు సాహిత్యానికి ముఖ్యంగా తెలంగాణలో మార్పు కోసం రాసిన చెరబండ రాజు, అలిశెట్టి ప్రభాకర్, గుర్రం జాషువా, వేమన, కాకుత్సం శేషప్ప కవి, సలంద్ర లక్ష్మీనారాయణ, పోతన,వంటి ఆధునిక, ప్రాచీన కవులను విద్యార్థులు, ఉపాధ్యాయులు తలుచుకున్నారు. ఉపాధ్యాయులు సూర్యచంద్ర, వెంకటేష్, అశోక్, లక్ష్మి నరసింహ చారి, సునంద తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ చైతన్య స్ఫూర్తి కాళోజీ**
**- తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్**

**మఖ్తల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)**
తన సాహిత్యంతో తెలంగాణ జాతిని చైతన్యపరిచిన గొప్ప కవి కాళోజీ నారాయణరావు అని తెలుగు ఉపన్యాసకుడు, సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో మహాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.





## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**నర్వ సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా నర్వ మండలంలోని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రధానం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారము మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. వేడుకలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఏడుగురు ఉపాధ్యాయులు రాఖీ ఎకబోట్ పెద్దకడుమూర్,జె శ్రీనివాసులు జడ్పీహెచ్ఎస్ నర్వ,విష్ణువర్ధన్ పాతర్చేడ్,జి విశ్వేశ్వర నర్వ, డి జనార్దన్ శ్రీపురం,రాజు యాంకి,సునీత కుమార్ లింగంపల్లి ఉపాధ్యాయులకు ప్రధానోపా ధ్యాయులకు,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఎంఈఓ రాంరెడ్డి,శాలువా కప్పి అవార్డులు ప్రధానం చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి ఎల్లవేళలా గుర్తింపు ఉంటుందని విద్యార్థులను మంచి దిశగా మలిచే బాధ్యత ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఎమ్మార్వో మల్లారెడ్డి కాంప్లెక్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ చెన్నయ్య సాగర్,జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆత్మకూరు మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి ఏపీఎంగా దేవదాస్ బాధ్యతల స్వీకరణ


**గట్టు, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**



గట్టు మండలం మహిళా సమాఖ్య ఏపిఎం ఇంచార్జిగా మంగళవారం మండల ప్రధానాధికారి మహేశ్వరమ్మ సమక్షంలో దేవదాసు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్చార్జిగా పనిచేసిన జయకర్ బజకు బదిలీ అయ్యారు. అలాగే మండలానికి శేఖర్ హనుమంతు తిమ్మక్కలు సీసీలుగా బాధ్యతలు తీసుకున్నారు.

## ఆన్ లైన్ వచ్చే ప్రకటనలు నమ్మొద్దు : చేర్యాల సీఐ

**చేర్యాల సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :**



స్మార్ట్ ఫోన్ ఉంటే ఇంట్లో కూర్చొని వేలల్లో సంపాదించవచ్చనే సోషల్ మీడియా ప్రకటనలను నమ్మొద్దని చేర్యాల సీఐ లక్ష్మీపురం శ్రీను హెచ్చరించారు. మొదట చిన్న మొత్తంలో ఆన్లైన్ టాస్కులు చేయించి డబ్బులు ఇస్తూ మనకు ఆశను చూపి తర్వాత లక్షల్లో కాజేస్తారు. ఇలాంటి ఆన్ లైన్ డబ్బులు ఆశ చూపి మోసం చేసే వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలి అని తెలిపారు. మీ వాట్సాప్ నెంబర్ కు ఏమైనా సందేహాస్పద లింకులు, ప్రకటనలు వచ్చిన వాటికి స్పందించొద్దు అని సూచించారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి(జనం సాక్షి):**

మేడ్చల్‌లో సోమవారం న్యాయవాది సురేష్‌పై రౌడీ షీటర్ దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరిం చారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షు డు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శిచెన్నారెడ్డి,కార్యదర్శి అమిరొద్దీన్ ,కోశాధికారి కృష్ణయ్య గౌడ్ మాట్లాడుతూ న్యాయం కోసంపోరాడుతున్న న్యాయవాదులపై ఈ మధ్య కాలంలో దాడులు పెరుగుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## తాటిపల్లి మాజీ సర్పంచ్ గొల్ల చంద్రయ్య మృతి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 09( జనం సాక్షి)**



మునిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుల్ల చంద్రయ్య గుండెపోటుతో మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. తాటిపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రజలకు అనేక సేవలందించి గ్రామాభివృద్ధికి కృషి చేశారు. అందరితో నవ్వుతూ మాట్లాడుతూ ప్రేమాభిమానాలు చూపేవారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. గొల్ల చంద్రయ్య మృతి రాజకీయపరంగా తీరని లోటని గ్రామస్తులు తెలిపారు. ఆయన మృతి పట్ల ప్రజా ప్రతినిధులు ప్రగాఢ సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

**ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

**శివ్వంపేట సెప్టెంబర్ 9 జనంసాక్షి :**



ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివంపేట ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ మందిరంలో మంగళవారం మండల విద్యా శాఖ అధికారి బుచ్చానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా మండల స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, విశిష్టఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పతనాన్ని, వారి అంకిత భావాన్ని కొనియాడారు. ఆ తర్వాత ఈ సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులను వారు శాలువా మోమెంటోలతో పాటుగా సర్టిఫికెట్ లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు భారతి కోడె, శ్రీనివాస్ లు సైతం వారి సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు బండారి గంగాధర్, మండలం లోని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు, గాజిటెడ్ ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చాకరిమెట్ల హుండీ ఆదాయం రూ. 6.42 లక్షలు

**శివ్వంపేట సెప్టెంబర్ 9 జనంసాక్షి :**



శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ సహకార ఆంజనేయస్వామి వారి దేవస్థానం హుండీనీ మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, అర్చకులు, పోలీసులు, భక్తుల సమక్షంలో లెక్కించారు. అయితే 6 నెలల 4 రోజుల హుండీని శివ కేశవ సేవా సమితి సభ్యుల బృందం లెక్కింపు చేయగా రూ. 6, 42,043 ల ఆదాయం వచ్చిందని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు తెలిపారు. దేవస్థానం కు వచ్చిన ఆదాయాన్ని దేవస్థానం అభివృద్ధి కోసం వినియోగించడం జరుగుతుందని, ముందుగా ఈ సొమ్మును దేవుడి పేరిట ఉన్న బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ భాస్కర రాయని ఆంజనేయ శర్మ, ఈఓ సారా శ్రీనివాస్, అర్చకులు శాస్త్రుల దేవదత్తు శర్మ, దేవిప్రసాద్ శర్మ, చరణ్ శర్మ, నాయకులు కిషన్ రావు, నారాయణరావు, చంద్రయ్య రావు, పాపయ్య చారి, సిబ్బంది రామకృష్ణ, ప్రకాష్ చారి, పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల అందజేత




**న్యాల్ కల్, సెప్టెంబర్ 09, (జనం సాక్షి) :**

మండలంలోని మరియంపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు తాజాగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో.. పంచాయతీ కార్యదర్శి శివానంద్ ఆధ్వర్యంలో 21 గురికి నూతన రేషన్ కార్డులు, మరో 22 గురుకి కొత్త రేషన్ కార్డులో కొత్తగా పేర్లు నమోదు చేసి అందజేశారు. కార్యక్రమంలో అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు కాశీనాథ్, భీమన్న, కాశీనాథ్, ఏసప్ప, జగప్ప, బాబు, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

**కొత్త రేషన్ కార్డులు పంపిణీ**

**నిజాంపేట్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :** నిజాంపేట్ మండలంలోని నాగని కుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులను పంపిణీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరు పేద కుటుంబాలకు ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందన్నారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను , పంచాయతీ సెక్రెటరీ విట్టల్, డీలర్ రేషన్ జనక్ సిగ్, కాంగ్రెస్ నాయకులు రెడ్డి, సురేష్, శంకర్, శంకర్ సింగ్, బాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## మునిపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవం



**సంగారెడ్డి, సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**

మండల కేంద్రమైన మునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ఉపాధ్యాయులు కల్పనా, ఉష శ్రీ, స్వరూప, శ్రీవిద్య, శైలజ, సుభాష్ రావు, గంధం మల్లికార్జున్, అశ్రఫ్ అలీలను విద్యార్థులు సన్మానించారు.

## ప్రజాకవి కాళోజీకి ఘన నివాళి

**న్యాల్ కల్, సెప్టెంబర్ 09, (జనం సాక్షి) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్, అధికార సిబ్బంది కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# మహనీయుడు కాళోజీ నారాయణ రావు



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :** కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం,రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగా రావు,ఎ.ఓ భూపాల్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కాళోజీ నారాణరావు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 9 జనంసాక్షి**
ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజా కవి కాళోజీ నారాణరావు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలను నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాళోజీ నారాయణరావుని కొనియాడారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు గంధం నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నివాళు లు అర్పించిన వాటిలో ఉన్నారు.



**నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి కాళోజీ**
**- ఎఆర్ డిఎస్పీ నరేందర్**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 09(జనం సాక్షి) :** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి డాక్టర్ కాళోజీ నారాయణ రావు అని ఏఆర్ డిఎస్పి నరేందర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళి అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ నరేందర్ మాట్లాడారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, ఆర్.ఐ రామారావ్, రాజశేఖర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కాళోజీ జయంతి వేడుకలు**



**మల్దకల్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**
స్థానిక గద్వాల్ పీజీ సెంటర్‌లో కాళోజీ జయంతి నిర్వహించారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.మంగళగిరి శ్రీనివాసులు కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేశారు. సీనియర్ అధ్యాపకులు బండరుపల్లి అరవింద్,డా.గోపీనాథ్ రాథోడ్,డా.మహేందర్, వి.గణేష్,మహ్మద్ రఫీ,నరేష్ రెడ్డి,ఎల్ .నవీన్ గౌడ్, లక్ష్మయ్య అధ్యాపకేతర సిబ్బంది రమేష్ ,అన్వేష్, రాజేష్,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మల్దకల్ మండల కేంద్రంలో**

**మల్దకల్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజి జయంతి, తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ ప్రజా కవి కాళోజి పటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకమును



అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంజుల బాయి,బలరాం,మాధవిలత, రాజేశ్వర్ రెడ్డి,జాకీర్ హుస్సేన్, శుభ,వరలక్ష్మి,రమణమ్మ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**చారకొండలో కాళోజి జయంతి**



**చారకొండ, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం నాడు కాళోజి జయంతి వేడుకలు స్పెషల్ ఆఫీసర్ మంజుల ఆధ్వర్యంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

**అట్టహాసంగా భాషా దినోత్సవం**



**పాపన్నపేట, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :**
ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి,తెలంగాణ భాషా దినోత్సవాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగు అధ్యాపకులు నవీన్ కుమార్ మాట్లాడారు. పద్యాల పోటీలో విజేత లైన విద్యార్థులకు తెలుగు శాఖ తరపున బహుమతులు అందజేశారు.



**కాళోజి సేవలు చిరస్మరణీయం : డిఆర్‌ఓ**

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**
కాళోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయమని డిఆర్‌ఓ భుజంగరావు అన్నారు. కాలోజి జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఏవో యూనస్ సంబంధిత అధికారులు పాల్గొని నివాళులు అర్పించారు.

**గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో**



**గట్టు, సెప్టెంబర్ 9 జనం సాక్షి)**
కాళోజి నారాయణరావు జయంతిని గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ నల్లా రెడ్డి గారు మరియు నరసింహ గౌడ్, తెలుగు నరసింహులు, మధుసూదన్, రమేష్, పరుశురాం, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి

**మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్**

**సదాశివపేట సెప్టెంబర్ 9(జనం సాక్షి) :** సదాశివపేట మున్సి పాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుం చి పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే ఇవ్వాలని ,ఇతర సమస్యల పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం కార్మికులకు జీతాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యం లో మున్సిపల్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి కార్మికులకు జీతాలు పెండింగ్లో ఉండటం వలన ఏ విధంగా జీవనం సాగిస్తారని ఆయన ప్రశ్నించారు. జీతాలు సకాలంలో రాని ఎడల జరగబోయే




పరిణామాలకు మున్సిపల్ అధికారుల బాధ్యత వహించాలని ఆయన అన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ యూనియన్ నాయకులు ఏ అంజయ్య, శ్రీనివాస్, సిహెచ్ మహేష్, నర్సింలు, కృష్ణ, రవికుమార్ అమృత్ రావ్ నగేష్ రుక్కమ్మ మొగులమ్మ సంతోష అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం

**కొల్చారం, సెప్టెంబర్ 09(జనం సాక్షి)**
గౌడ సంఘం సమస్యలపై పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ గజిని అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని చిన్నగన్పూర్ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున సభ్యులు హాజరై నూతన మండల కార్యవర్గం ఎన్నికను పరిశీలకులుగా అగ్రికల్చర్ రాష్ట్ర ఫోరం అధ్యక్షులు అక్కంగారి శ్రీహరి గౌడ్ వ్యవహరించగా గౌడ మండల సంఘం అధ్యక్షునిగా నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకటేష్ గౌడ్ (అప్పాజీపల్లి) ఉపాధ్యక్షులు భూతిపురం శేఖర్ గౌడ్ (వరిగుంతం), సాయిబాబా గౌడ్ (యేనగండ్ల), గోకని యాద గౌడ్ (రంగంపేట), బొమ్మ చంద్రం గౌడ్ (అంసానిపల్లి), ప్రధాన కార్యదర్శి రాంసాని పల్లి అంజ గౌడ్ (చిన్న ఘనపూర్), కార్యదర్శులు దయాకర్ గౌడ్ (పోతంశెట్టిపల్లి) సత్యనారాయణ గౌడ్ (కొంగోడ్),సురేష్ గౌడ్ (రాంపూర్) కోశాధికారి పి. రామకృష్ణ గౌడ్( కొల్చారం) కార్యవర్గ సభ్యులు ఎండబెట్ల మురళి గౌడ్ (పైతర),మల్లాగౌడ్ (మాందాపూర్), గిరి గల్ల వెంకట్ గౌడ్ (చిన్నగనాపూర్) రాజు గౌడ్ (నాయిని జలాల్పూర్) శ్యామ్ గౌడ్, కోనాపూర్, గౌరవ ముఖ్య సలహాదారులు కొమ్ముల యాదగౌడ్ (పోతంశెట్టిపల్లి), అశోక్ గౌడ్ (కొల్చారం),మల్లేష్ గౌడ్ (కిష్టాపూర్), శివకుమార్ గౌడ్ (కొల్చారం) శంకర్ గౌడ్ సంగాయిపేట్, శ్రీనివాస్ గౌడ్ (పోతిరెడ్డిపల్లి) లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు శ్రీధర్ గౌడ్, రాజా గౌడ్ ,సత్యనారాయణ గౌడ్, యాద గౌడ్, మాజీ ఎంపీటీసీలు,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

